- సంకీర్ణ సర్కారు దిశగా పాకిస్థాన్
- కాంగ్రెస్ పార్టీ గిరిజన వ్యతిరేకి: ప్రధాని మోదీ
- ఈ ఏడాది సమృద్ధిగానే వర్షాలు: శాస్త్రవేత్తలు
- మెడికల్ సీట్లలో దక్షిణాదికి అన్యాయం
- మానసిక రుగ్మతలు కలిగించే ప్రొటీన్ గుర్తింపు!

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




ఢిల్లీకి దారి బంద్!

డిమాండ్ల సాధన కోసం రేపు రైతన్నల 'ఢిల్లీ చలో' మార్చ్

› 7


సోమవారం MONDAY 12.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 228 ‖ వెల (Price) రూ.6.50 | తదియ


సోమవారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 6-16. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: తదియ సాయంత్రం 5-44 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర పగలు 2-56 వరకు. వర్జ్యం: రాత్రి 11-37 నుంచి రాత్రి 1-03 వరకు. రాహుకాలం: ఉదయం 8-11 నుంచి ఉదయం 9-37 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి పగలు 3-57 వరకు. అమృతకాలం: ఉదయం 7-50 నుంచి ఉదయం 9-15 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




• చెరగని ముద్ర.. చెరిపేసే కుట్ర

*'కాళేశ్వరంపై విచారణకు సిద్ధమే... లోపమేందో గుర్తించి, బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకోండి' అని మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలోనే సవాల్ విసిరినా సమగ్ర విచారణపై రేవంత్ ప్రభుత్వం అడుగులు ముందుకు వేయడం లేదు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ మాత్రమేనన్న భ్రమలో ఉన్న సర్కారు నీటి నిల్వలు ఉన్నా సాగు ప్రణాళి కను విస్మరించింది. నీటిని ఎత్తిపోస్తే కాళేశ్వరం ప్రాజెక్టుకు పేరు వస్తుందనే ఆలోచిస్తున్నారుగానీ...పొలాలు ఎండబెట్టా రనే అపవాదు వస్తుంది అనే చిన్న లాజిక్ మిస్సవుతున్నారు.*

కాళేశ్వరం జలాలను ఎత్తిపోసే అవకాశం ఉన్న దరిమిలా పంటలు వేసుకున్న వారికి చివరి దశలో పది టీఎంసీలనైనా ఇద్దామని ఇంజినీర్లు మంత్రి ఉత్తమ్‌కు సూచించగా.. ఇదే విషయాన్ని సీఎం ముందు ప్రస్తావించినట్టు సమాచారం. 'అలా చేస్తే కాళేశ్వరం రన్నింగ్‌లో ఉన్నట్టు అవుతుంది.. దానిని ముట్టుకోకండి!' అని రేవంత్ తెగేసి చెప్పినట్టు తెలిసింది. దీన్ని బట్టి కాళేశ్వరంతో చుక్క కూడా ఎత్తిపోయడం లేదని ప్రచారం చేసుకోవాలనే దురాలోచన ఉన్నట్టు స్పష్టమవుతున్నది.

ఆదినుంచీ కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా బదనాం చేయాలని రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదనే అనుమానాలు ఉన్నాయి. శనివారం అసెంబ్లీ వేదికగా డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అది బట్టబయలైంది.

*కాళేశ్వరం ప్రాజెక్టును నిరర్థక ఆస్తిగా భావిస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బరాజ్‌లు మాత్రమే కాదనే వాస్తవాన్ని మాత్రం ప్రభుత్వం గుర్తించడం లేదు.*

కాళేశ్వరం ప్రాజెక్టును మొత్తం నిరర్థక ఆస్తిగా భావిస్తున్న దరిమిలా... మున్ముందు చేపట్టే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో కాళేశ్వరంలో అంతర్భాగమైన నిర్మాణాలను వినియోగించబోమనే ప్రకటన కూడా చేసి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

*కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయిన లక్ష్మి, గాయత్రి పంప్‌హౌజ్‌లు, మిడ్‌మానేరు, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ వంటివి కూడా నిరర్థక ఆస్తులు అయినందున వాటితో నిమిత్తం లేకుండానే ప్రాణహిత-చేవెళ్లను ముందుకు తీసుకుపోతే తెలంగాణ సమాజం హర్షిస్తుందని అంటున్నారు.*

# విధ్వంస రాజకీయం

## మేడిగడ్డ బరాజ్‌ను గోదావరి 'వరదకు వదిలేసే' కుట్ర

- మరమ్మతులకు అవకాశం ఉన్నా రాష్ట్ర సర్కారు విస్మరణ
- ఇంజినీర్లు, మంత్రి సూచించినా వద్దని వారించిన సీఎం!
- మేడిగడ్డ సాకుగా కాళేశ్వరాన్ని మట్టిలో కలపాలని యత్నం
- కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు కూలిపోయిందని ప్రచారానికి ఎత్తులు
- నీటిని ఎత్తిపోసే అవకాశమున్నా ఉద్దేశపూర్వకంగా పక్కకు
- 2 నెలలైనా 'మేడిగడ్డ' బాధ్యులను తేల్చకుండా కాలయాపన
- ప్రాజెక్టు స్వరూపాన్ని గుర్తించక నిరర్థక ఆస్తులంటూ ప్రకటన

**కాంగ్రెస్ బలిపీఠంపై తెలంగాణ అన్నదాత**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గత ప్రభుత్వ ఆనవాళ్లేవీ లేకుండా చేస్తామని అసెంబ్లీలోనే ప్రకటించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, అన్నట్టుగానే పని మొదలు పెట్టినట్టు కనిపిస్తున్నది. బీఆర్‌ఎస్‌పై రాజకీయ కక్షసాధింపు కోసం విలువైన తెలంగాణ సంపదను మట్టిపాలు చేసే కుట్రలు జరుగుతున్నట్టు తెలంగాణవాదులు అనుమానిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల అయిన కాళేశ్వరం ప్రాజెక్టుపై మొదటినుంచీ అక్కసు వెళ్లగక్కుతున్న కాంగ్రెస్ పార్టీ.. మేడిగడ్డ బరాజ్ కుంగుబాటును సాకుగా చూపి మొత్తం ప్రాజెక్టునే మట్టిలో కలిపేయాలని ప్రయత్నిస్తున్నదని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆ ప్రాజెక్టులోని బరాజ్‌లకు ఎలాంటి నిర్వహణ, మరమ్మతులు చేపట్టకుండా వదిలివేసి.. నదికి › 3వ పేజీలో

# మేడిగడ్డపై సర్కారు దండయాత్ర

- రేపు బరాజ్‌ల వద్దకు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యంత్రాంగం
- ప్రాజెక్టుల చరిత్రలోనే ఇదే ప్రథమం
- కేవలం అవినీతి కోణంలోనే విజిలెన్స్ విచారణ
- టెక్నికల్ కమిటీ ఏర్పాటు అనే ఊసేలేదు
- కాళేశ్వరంపై ప్రత్యేక పీపీటీకి సన్నాహాలు



సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను వీక్షిస్తున్న సీఎం

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): గత కేసీఆర్ సర్కారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్టు కనిపిస్తున్నది. ఇందులో భాగంగానే మంగళవారం ప్రాజెక్టుపైకి దండయాత్రకు శ్రీకారం చుట్టింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టుల్లో లోపాలు సర్వసాధారణం. కానీ, ఇక్కడ కేవలం అవినీతిపైనే విజిలెన్స్ విచారణ జరిపిన ప్రభుత్వం ఇప్పటివరకు టెక్నికల్‌గా ఎలాంటి ఎంక్వైరీ చేయలేదు. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్ కుంగడంపై సీడబ్ల్యూసీకి ప్రభుత్వం లేఖలు రాయగా, ఇప్పటి వరకు సీడబ్ల్యూసీ చైర్మన్‌గానీ, సభ్యులుగానీ › 3వ పేజీలో

## వచ్చే నెల కరెంటు బిల్లు కట్టొద్దు!

మార్చి నుంచి 'గృహజ్యోతి' అమలు › 3

గంగపుత్ర మహాసభలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## గ్రూప్-1కు లైన్ క్లియర్

సుప్రీంలో కేసు వాపస్ తీసుకొన్న టీఎస్‌పీఎస్సీ?

కొత్తగా నోటిఫికేషన్ విడుదలకు కసరత్తు?

› 2

3 కోట్ల పరిహారం

## నొక్కేందుకు భారీ స్కెచ్

మిడ్‌మానేరు పరిహారానికి నేతలు, అధికారుల ఎత్తులు

వరదవెల్లి మునిగినట్టు తప్పుడు పత్రాల సృష్టి

కదిలిన దస్త్రాలు.. సిద్ధమైన చెక్కులు

నిర్వాసితుల ఫిర్యాదుతో అక్రమాలు వెలుగులోకి..

› 10

## నేడే జేఈఈ మెయిన్-1 ఫలితాలు

రిజల్ట్స్‌తో పాటు తుది కీ ఎన్టీఏ ప్రకటన › 8



నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులను శాంతింపజేస్తున్న పోలీసులు

# సిండికేట్‌పై పల్లిరైతు ఆగ్రహం

- వ్యాపారుల సిండికేటు.. రైతన్నకు దక్కని మద్దతు రేటు
- అచ్చంపేట, కల్వకుర్తి మార్కెట్ యార్డుల్లో రైతుల ఆందోళన
- వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధర ఇస్తున్నారని రాస్తారోకో
- అచ్చంపేటలో ఫర్నిచర్ ధ్వంసం.. చైర్‌పర్సన్‌పై రైతుల దాడి
- రీటెండర్లు వేయిస్తామనే హామీతో శాంతించిన అన్నదాతలు

అచ్చంపేట/కల్వకుర్తి, ఫిబ్రవరి 11: 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి..' అన్నట్టుగా తయారైంది అన్నదాతల పరిస్థితి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముదామని మార్కెట్‌కు తీసుకొస్తే వ్యాపారులు కుమ్మక్కై అడ్డికిపావు శేరు అడుగుతున్నారు. పల్లి క్వింటాకు అత్యధికంగా రూ.7,060 ధర నిర్ణయించిన వ్యాపారులు.. ఒకటి రెండు క్వింటాళ్లు మాత్రమే గరిష్ఠ ధరకు కొనుగోలు చేశారు. తర్వాత రూ.4,800 నుంచి రూ.5,500 మధ్యలో ధర కేటాయించడంపై రైతులు › 3వ పేజీలో

అప్పుల బాధ భరించలేక

## మరో రైతు ఆత్మహత్య

జనగామ జిల్లా నర్మెటలో విషాదం



నర్మెట, ఫిబ్రవరి 11 : పంటలు చేతికి రాక.. అప్పుల బాధ భరించలేక రైతులు తనువు చాలిస్తున్నారు. ఈ మధ్య పదుల సంఖ్యలో రైతులు బలవన్మరణం చెందారు. తాజాగా జనగామ జిల్లాలో ఓ రైతు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నర్మెట మండల కేంద్రానికి చెందిన ముక్కెర బాలరాజు (38) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తనకున్న రెండున్నర ఎకరాల్లో వరి, మక్క పంటలు సాగు చేశాడు. వడగండ్ల వానకు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీనికితోడు ఈ సారి కూడా పంటలు సరిగా లేకపోవడంతో కుటుంబం గడవలేని పరిస్థితి నెలకొన్నది. సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురైన బాలరాజు ఆదివారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పశువుల పాకలో ఉరేసుకున్నాడు. అతడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



## కృష్ణా నీళ్లు మా హక్కు.. ఇక కొట్లాటే!

- బతుకు పోరాటాల పొలికేక నల్లగొండ సభ
- ఇది రాజకీయం కాదు.. నీళ్ల కోసం ఆరాటం
- నాగార్జునసాగర్‌ను కేఆర్‌ఎంబీకి అప్పగించడంతో ఐదు ఉమ్మడి జిల్లాలు ఎడారిగా మారే ప్రమాదం
- హైదరాబాద్ మహానగరానికి మళ్లీ నీళ్ల కష్టాలే
- రైతన్నలు మరో పోరాటానికి సిద్ధం కావాలి
- 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో జగదీశ్‌రెడ్డి

*చంద్రబాబు హయాంలో ఏడేండ్లు ఒక్క పంటకూ నీళ్లివ్వలేదు. కృష్ణా డెల్టాకు నీటిని వదిలి కుడి కాల్వ ఆయకట్టు ఎండినా స్పందించలేదు. నాడు ఉత్తమ్, జానారెడ్డితోపాటు ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడూ మాట్లాడలేదు. కేసీఆర్ పాదయాత్ర చేసి.. 'సీఎం గారూ.. నీళ్లిస్తావా? లక్ష మందితో డ్యామ్‌పైకి రావాల్నా?' అని హెచ్చరించడంతో సాయంత్రానికే నీళ్లిచ్చారు. నేడు కేఆర్‌ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ నల్లగొండ నుంచి చేపడుతున్న ఉద్యమం విజయవంతం అవుతుంది.*

*-జీ జగదీశ్‌రెడ్డి*

› 2

## కోమటిరెడ్డి దురుసు భాష

మళ్లీ అనుచిత వ్యాఖ్యలు.. ప్రజలు ఛీదరిస్తున్నా అదే వైఖరి › 2

## పదోన్నతులు ఇవ్వాల్సిందే

- తర్వాతే నియామకాలు చేపట్టాలి
- బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలి
- 317జీవో సమస్యలను పరిష్కరించాలి
- ప్రభుత్వ గురుకులాల ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ డిమాండ్
- 13న 'చలో ప్రజాభవన్'కు పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): ట్రిబ్ ఆగమేఘాల మీద గురుకుల పోస్టుల భర్తీ చేపట్టడంపై ప్రభుత్వ గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. నియామక ప్రక్రియను వెంటనే నిలుపుదల చేసి, ప్రమోషన్లు, బదిలీలు పూర్తిచేసిన తరువాతే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈ నెల 13న › 8వ పేజీలో

# 'గురుకుల' భర్తీ గందరగోళం

## జేఎల్, డీఎల్ నింపకుండానే పీజీటీ నియామకం

- మళ్లీ బ్యాక్‌లాగ్స్ ఏర్పడే అవకాశం
- ఆదరాబాదరాగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- వ్యవధి ఇవ్వకుండా వెరిఫికేషన్‌కు పిలుపు
- ట్రిబ్ ప్రణాళిక లేమితో అభ్యర్థుల ఇక్కట్లు
- సర్టిఫికెట్ల అటెస్టేషన్ కోసం హైదరాబాద్ రోడ్లపై అభ్యర్థుల పరుగులు

హైదరాబాద్, ఫిబ్రవరి11 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ గురుకులాల్లోని ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ ఆగమాగం గందరగోళంగా మారింది. జేఎల్, డీఎల్ నియామక ప్రక్రియ పూర్తయిన తర్వాతే పీజీటీ, టీజీటీ తదితర పోస్టులను భర్తీచేస్తామని ప్రకటించిన తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్) ఇప్పుడు అందుకు విరుద్ధంగా హడావుడిగా పీజీటీల భర్తీకి సంబంధించిన ప్రక్రియ › 8వ పేజీలో



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ సేవాలాల్ బంజారాభవన్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైన గురుకుల పీజీటీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు

## ప్రాంతీయ భాషల్లో సీఏపీఎఫ్ పరీక్షలు

- తొలిసారిగా 13 భాషల్లో కానిస్టేబుల్ ఎగ్జామ్
- ఈ నెల 20 నుంచి మార్చి 7 వరకు నిర్వహణ
- ఫలించిన బీఆర్‌ఎస్, కేసీఆర్, కేటీఆర్ పోరాటం
- 40 లక్షల మంది అభ్యర్థులకు ప్రయోజనం › 8


